
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కొసం
ఖమ్మం
గురువారం 23
జనవరి 2025



## సమగ్ర సస్యరక్షణ చర్యల తోటే నల్లి నల్లతామర నివారణ చర్యలు చేపట్టాలి



### నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకే

# మళ్ళీ గ్రామ సభలు

మొదటి జాబితాలో పేర్లు రాని వారు ఈ సభల్లో నమోదు చేసుకోవచ్చు
వాటి ఆధారంగా వెంటనే అర్హులను గుర్తించి పథకాలు ఇస్తాం
తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకే మళ్ళీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహిస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలోనినేలకొండపల్లి మండలం మోటపురం, కోరట్లగూడెం, కోనాయిగూడెం, పైనంపల్లి, అప్పలనర్సింహాపురం, కట్టుకాచారం, కొంగర, బుద్ధరాం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి ప్రసంగించారు.

3



# నిరసనలు.. నిలదీతలు



## రసవత్తంగా గ్రామసభలు

"సర్ది చెప్పే ప్రయత్నం చేస్తున్న అధికారులు.

నిరసనల మధ్య గ్రామ సభలు.

మరోమారు దరఖాస్తులు స్వీకరించడంతో శాంతించిన జనం

4

### గణతంత్ర దినోత్సవ వేడుకలకు

# పకడ్బందీ ఏర్పాట్లు



# గ్రామ సభల్లో స్వచ్ఛందంగా నిరసన తెలుపుతున్న ప్రజలు

**మాజీ ఎమ్మెల్యే పెద్ది**

**గత ప్రభుత్వంలో వచ్చిన నిధులతోనే నియోజకవర్గ అభివృద్ధి**

**పోలీసులు నాజోలికి వస్తే రాజ్యాంగ పరంగా ముందుకు వెళ్తా**




**నర్సంపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చేయక పోవడంతో ప్రజలు స్వచ్ఛందంగా గ్రామసభల్లో నిరసనలు తెలుపుతున్నారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం నల్లబెల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్ది మాట్లాడుతూ,నిన్న నియోజకవర్గ పరిధిలో జరిగిన గ్రామసభలలో మేజారిటి స్థాయిలో ప్రజలు స్వచ్ఛందం గా నిరసనలు తెలిపారని అన్నారు.నల్లబెల్లి మండల కేంద్రంలో జరిగే గ్రామ సభకు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఎందుకు వచ్చారని విమర్శించాడు.నా రాజకీయ జీవితంలో మొదటిసారిగా ఇలాంటి రాజకీయాలు చూస్తున్నానని, నాస్వగ్రామంలో దుకాణాలు, షాపులు బంద్ చేసి వందలాదిమంది పోలీసుల మధ్య గ్రామ సభ నిర్వహించడం విడ్డురంగా ఉందని ఇద్దేవా చేశాడు.గత దసర పండగ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడవలు సృష్టించడం అందరికి తెలిసిన విషయ మేనని అన్నారు.చెన్నారావుపేట మండలం అమినాబాద్ పత్తినా యాక్ తండాలో జరిగిన గ్రామ సభలో కూడా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పాల్గొని ప్రజాస్వామ్య నికి విరుద్ధంగా పనిచేశారని విమర్శించాడు. గ్రామ సభలోప్రజలు, మీడియా ప్రతినిధుల పట్ల ఎమ్మెల్యే ప్రవర్తించిన తీరు సరిగా లేదని అన్నారు.ఓ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రవర్తించిన తీరు ప్రజలు గమనిస్తున్నారని తెలుపుతూ,గ్రామ సభకు మండల హెడ్కోటర్లో పోలీసుల నిర్బంధం,కర్ఫ్యూ వాతావరణం కలిగించి గ్రామ సభ నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించాడు.గ్రామ సభలల్లో ప్రజలు పాల్గొనడం, ప్రశ్నించడం వారి హక్కని పోలీసులతో ప్రజలను అడ్డుకోవడం అప్రజాస్వామికమని అన్నారు.ఎన్నికల ముందు మీరు ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారమే మీ హామీలను ప్రజలు అడుగుతున్నారని,100 రోజులలోనే 6 గ్యారంటీలు 420 హామీలు పూర్తి చేస్తామని చెప్పారు కదా 400 రోజులైనా ఎందుకు జరగడంలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే గారు ఎక్కడ పర్యటించినా చుట్టు పోలీసులను కాపలాగా పెట్టుకొని తిరుగుతూ,సామాన్యులకు ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ లేకుండా చేస్తున్నాడని విమర్శించాడు.గత ప్రభుత్వం హయాంలో నియోజకవర్గానికి వందల కోట్ల నిధులు తీసుకువస్తే అన్ని నిధులను రద్దు చేసింది మీరు కాదా అని ప్రశ్నించాడు.లాభం వచ్చే పనులను మళ్ళీ టెండర్లు వేసి లాభం రాని పనులను రద్దు చేశారన్నారు.14 నెలల కాలంలో నియోజకవర్గ పరిధిలో మీరు చేసిన అభివృద్ధి ఎక్కడుందో తెలుపలాన్నారు. మార్పంటే నల్లబెల్లి గ్రామ సభ నా, అంటూ మీ సొంత గ్రామంలో అధికారికంగా చాలా సార్లు గ్రామ సభలో పాల్గొన్న ఎప్పుడు ఇంత పోలీస్ బలగాలను చూడలేదని,నా సొంత గ్రామానికి ఎంత అభివృద్ధి జరిగిందో మీ గ్రామానికి కూడా అంతే అభివృద్ధి చేశానని అన్నారు.రైతులకు ఇంకా 49 కోట్ల బోనస్ రావాల్సి ఉందిని వాటిని వెంటనే రైతులకు అందించాలని డిమాండ్ చేశాడు.గ్రామ సభలు పెద్ద మాయ అంటూ స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇదో స్టంట్ గా అభివర్ణించ్చాడు.మీ ఆలోచన ఫలితంగా గా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ఇరవై ఎండ్లు వెనక్కి వెళుతుందని అన్నారు.వేల మంది పోలీసులు లేకుంటే తప్ప బయటకు రాలేని పరిస్థితి ఎమ్మెల్యే కు ఏర్పడిందని వ్యాంగంగా మాట్లాడారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నిధులతో అభివృద్ధి చేస్తున్నారే తప్ప మరే అభివృద్ధి జరగడం లేదని విమర్శలు చేశాడు. పోలీసులు నా జోలికి వస్తే రాజ్యాంగ పరంగా ముందుకు పోతా……పోలీస్ లు నాజోలికి వస్తే రాజ్యాంగ పరంగా, చట్ట పరంగా ముందుకు పోతానని పెద్ది పోలీస్ లను ఉద్దేశించి మాట్లాడాడు.మేము నిజంగా నిరసన తెలుపాలంటే మీరు తట్టుకోగలరా అంటూ, నల్లబెల్లి గ్రామ సభ ఏ ఉద్దేశంతో ప్రశాంత వాతావరణం లో జరగకుండా అడుగున పోలీసులు నిర్బంధం చేయడం ఏంట ని ప్రశ్నిచ్చాడు. మండల పార్టీ అధ్యక్షుడు పిఏసిఎస్ చైర్మన్ మాజీ ఎంపీపీలు మండల పార్టీ నాయకులు క్లస్టర్ బాధ్యులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన అవసరం లేదు అందరికీ లబ్ధి చేకూరుతుంది

**ప్రజాపాలన గ్రామసభల్లో ఎమ్మెల్యే**

**వనపర్తి :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని ఎవరు కూడా ఆందోళన చెందకూడదని నిరంతరాయంగా జరిగే ఈ ప్రక్రియ ద్వారా ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభల సందర్భంగా మంగళవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఘణపురం మండలం ఉప్పర్ పల్లి, పెద్దమందడి మండల చీకరుచెట్టు తండా, ముందరి తండాలలో నిర్వహించిన గ్రామసభల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గాంగ్వర్, లతో కలిసి గ్రామసభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 26వ తేదీ నుంచి అమలయ్యే రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హత గల లబ్ధిదారుల ఎంపిక నిమిత్తం చేపట్టిన ఈ గ్రామసభలలో అర్హత గల వారిని గుర్తించాలని, ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాలలో నిర్వహించే సమావేశాల్లో పాల్గొని అర్హత గల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఆయా మండలాల, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తాసిల్దార్లు వ్యవసాయ అధికారులు ప్రత్యేక ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు లేదు

**10 ఏళ్లల్లో ఏదాదికి ఊరుకో 10ఇండ్లు ఇచ్చిన నిరుపేదలకు లబ్ధి చేకూరేది.**

**ప్రజా పాలన గ్రామసభల్లో వందలాదిగా రేషన్ కార్డులకు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు : ఎమ్మెల్యే మేఘా రెడ్డి.**

**వనపర్తి :** గత పదేళ్లుగా పాలించిన ఃఖీూ పార్టీ గ్రామాలకు ఒక్క రేషన్ కార్డు జారీ చేయలేదని, గ్రామాలలో ఏదాదికో 10 ఇండ్లు నిరుపేదలకు అందించిన బడుగు బలహీన వర్గాలకు లబ్ధి చేకూరేదని, వీటిపై దృష్టి సారించకుండా సొంత లాభం చూసుకున్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విమర్శించారు.ప్రజాపాలన గ్రామసభల కార్యక్రమంలో భాగంగా బుధవారం వనపర్తి మండలం సవాయిగూడెం క్రిష్ణగిరి గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.గ్రామాల్లోని నిరుపేదలు గత ప్రభుత్వ పాలనలో పదేళ్లు దగాపడ్డారని నేడు ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతు భరోసా,… భూమిలేని నిలుపేదలకు అందించే రూ 12,000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,… రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల అందజేతకు సంబంధించి నేడు జరుగుతున్న గ్రామసభల్లో ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.అధికారులు తయారు చేసిన జాబితాలో కొందరు పేర్లు ఉండొచ్చు ఉండకపోవచ్చునని అలాంటివారు ఎలాంటి నిరాశకు గురి కాకుండా నేడు దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే సూచించారు.ఇందిరమ్మ రాజ్యంలో బడుగు బలహీన వర్గాలకు పూర్తిస్థాయిలో ప్రజా పాలన అందించే ఉద్దేశంతోనే ప్రభుత్వం ముందుకెళుతుందని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ఫలితాలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## పోలీస్ అసోసియేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 సంవత్సర క్యాలెండర్‌ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ . పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తామన్నారు. వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పోలీస్ అసోసియోషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపధ్యాక్షుడు ఏశోబు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. వెంకటేశ్వర్లు, జానీమియా, మోహన్ రావు, పంతులు పాల్గొన్నారు.

## పలువురికి నివాళులు అర్పించిన మట్టా



సత్తుపల్లి జనవరి22 ప్రజా జ్యోతి.

వేంసూర్ మండల పరిధి లోని రాజుగూడెం గ్రామానికి చెందిన కొల్లి రాణి అనారోగ్యం తో మృతి చెందిననారు.అదే గ్రామానికి చెందిన రాయల ఆదయ్య అనారోగ్యం తో మృతి చెందగా,విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ బుధవారం వారి స్వగృహానికి వెళ్ళి మృత దేహాలకు పూల మాలలు వేసి,నివాళులు అర్పించారు.మృతి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు.ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మండల కాంగ్రెస్ నాయకులు వున్నారు.

## ట్రైటా వైస్ ప్రెసిడెంట్ గాఇస్లావత్ రవి


కారేపల్లి, జనవరి 22, ప్రజా జ్యోతి:



తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ గిరిజన గురుకుల విద్యాలయాల ఉద్యోగుల సంఘం( ట్రైటా )విద్యాసదస్సు బాబు జగ్జీవన్ భవన్ హైదరాబాదులో జరిగింది. ఈ సదస్సులో ట్రైటా రాష్ట్రస్థాయి నాయకత్వమును ఎన్నుకోవడం జరిగింది, అందులో భాగంగా రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా సింగరేణి గిరిజన గురుకులం ఉపాధ్యాయుడు ఇస్లావత్ రవిను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ గురుకుల ఉద్యోగుల సమస్యలను రాష్ట్రస్థాయిలో పరిష్కారానికి కృషి చేస్తానని ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేస్తానని, ఉద్యోగుల సంక్షేమం ,హక్కుల కోసం రాష్ట్రస్థాయి లో పనిచేస్తానని హామీ ఇచ్చారు. నాకు ఈ బాధ్యతలను అప్పగించిన గిరిజన గురుకుల ఉపాధ్యాయ ఉద్యోగులకు, ట్రైటా రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేసారు.

# తిరుమలలో ముగిసిన శ్రీవారి సేవలు









-వారం రోజులపాటు సేవ చేసిన మండల వాసులు.

కారేపల్లి,జనవరి22, ప్రజా జ్యోతి

:గత వారం రోజులుగా సింగరేణి మండలానికి చెందిన భక్తులు చేపట్టిన తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా బుధవారంతో ముగిసింది.శ్రీవారి సేవా టీం లీడర్ పగడాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పదిమంది సేవకులు తిరుమల తరలివెళ్లి ఈనెల 15 నుండి 22వ తేదీ వరకు వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు.అందులో భాగంగా శ్రీవారి ప్రధానాలయంలో సేవా విధులు నిర్వహించిన అనంతరం స్వామి వారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నట్లు సేవకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర సంక్రాంతి పర్వదినం నాడు తిరుమలలోని స్వామి వారి సన్నిధిలో ఉండటం సంతోషంగా ఉందన్నారు.ఈ సేవా కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఏపూరి లక్ష్మీనారాయణ, తేళ్ల శ్రీనివాసరావు, వ్యాపారవేత్త పిల్లి వెంకటేశ్వర్లు,పాయం రామకృష్ణ, కొలిశెట్టి శ్రీనివాసరావు, నున్న నరసింహారావు, ముక్తి రామారావు, చాట్ల శ్రీనివాస్ రెడ్డి, పరిటాల సత్యనారాయణలు పాల్గొన్నారు.

# నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకే మళ్ళీ గ్రామ సభలు

-మొదటి జాబితాలో పేర్లు రాని వారు ఈ సభల్లో నమోదు చేసుకోవచ్చు

-వాటి ఆధారంగా వెంటనే అర్హులను గుర్తించి పథకాలు ఇస్తాం

-తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

-నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

పాలేరు జనవరి22 ప్రజా జ్యోతి

నిజమైన అర్హులను ఎంపిక చేసేందుకే మళ్ళీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహిస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలోనినేలకొండపల్లి మండలం మోటపురం, కోరట్లగూడెం, కోనాయిగూడెం, పైనంపల్లి, అప్పలనర్సింహాపురం, కట్టుకాచారం, కొంగర, బుద్దరాం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి ప్రసంగించారు. గతంలో జరిగిన గ్రామ సభల్లో దరఖాస్తు ఇచ్చి ప్రస్తుతం ఈ నెల 26 నుంచి అమలు కాబోతున్న నాలుగు పథకాల జాబితాలో పేర్లు రాకపోతే ఎవరూ కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. వారి కోసమే మళ్లీ ఈ గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నాలుగు రోజులు పాటు విడతల వారీగా ఆయా గ్రామాల్లో జరిగే గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకునే వారిలో నిజమైన అర్హులు ఉంటే వారికి వెంటనే పథకాలను అందించడం జరుగుతుందన్నారు. రెచ్చగొట్టే మాటలను ఈ ప్రభుత్వం పట్టించుకోదని చిత్తశుద్ధితో పనిచేయడమే ఈ ప్రభుత్వానికి తెలుసన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండల గ్రామాల్లో ఇప్పటికే దాదాపుగా అన్ని రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, మద్దినేని బేబి స్వర్ణ కుమారి, ఆర్డీవో నర్సింహారావు, స్పెషల్ ఆఫీసర్ రమేష్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.







# నాన్నతో కలిసి నా చిన్నతనంలో శిలపలు తొక్కేది

-ఉండేది హైదరాబాద్ లో పుట్టి పెరిగింది నారాయణపురంలోనే
-మహిళా కూలీలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నేలకొండపల్లి జనవరి22 ప్రజా జ్యోతి





నాకు వ్యవసాయం చేయడం వచ్చు. వ్యవసాయం పై నాకూ అవగాహన ఉంది. నాన్న బతికున్నప్పుడు ఆయనతో కలిసి నా చిన్నతనంలో పొలంలో శిలపలు తొక్కేది. ఉండేది మాత్రమే హైదరాబాద్ నేను పుట్టి పెరిగింది కల్లూరు మండలం నారాయణపురంలోనేనని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల పర్యటనలో భాగంగా కొంగర సమీపంలోని పొలాల వద్ద పని చేస్తున్న మహిళా కూలీలను చూసి ఆయన కాన్వాయ్ ఆపారు. వారి వద్దకు వెళ్లి అక్కా చెల్లి అంటూ వారితో సరదాగ కాసేపు ముచ్చటించారు. ఈ నెల 26వ తేదీ నుంచి అమలు కాబోతున్న పథకాల గురించి వారికి వివరించారు. ఆ పథకాల జాబితాలో పేర్లు రాని వారు ప్రస్తుతం జరుగుతున్న గ్రామ సభల్లో పేర్లు నమోదు చేసుకుంటే పరిశీలించి ఆ పథకాలను అందిస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే పెన్షన్లు కూడా ఇస్తామని వారితో చెప్పారు. అక్క చెల్లెమ్మలందరూ గాజులు వేయించుకోండని చెబుతూ కొంత నగదు అందజేశారు.

# మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం కల్పించాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి







హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. బి. కిరణ్, ఆర్ఎంఓ డా. రాథోడ్, గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్ జి. పార్వతమ్మ, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకాన్ని కల్గించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటీ, వెయిటింగ్ హాల్, ల్యాబ్, డయాగ్నొస్టిక్ సెంటర్, దోబీ మిషనరీస్, ఎంపిహెచ్ డబ్ల్యు. ట్రెనింగ్ సెంటర్, మెడికల్ కళాశాల బాలుర వసతిగృహం, ఎంసిహెచ్, యునాని, ఆయుర్వేద వైద్యశాల, ఓపి, మార్చురీ పక్కనున్న ఖాళీ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల సహాయకులతో మాట్లాడి, అందుతున్న సేవలు, ఆస్పత్రిలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రభుత్వ దవాఖానకు వచ్చే వాహనాల పార్కింగ్, హాస్పిటల్ ప్రధాన గేట్, బయట వాహనాల రద్దీ నియంత్రణ, ప్రధాన మార్గం అర్చీ నిర్మాణ విషయమై కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని అన్నారు. ఆసుపత్రికి కావాల్సిన వైద్య పరికరాలు, సౌకర్యాల గురించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. రోగులకు అందించే భోజనం రుచికరంగా, పౌష్టికాహారంతో కూడుకున్నదై ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో నిర్వహణ పక్కాగా ఉండాలని తెలిపారు. టూ వీలర్ పార్కింగ్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల వైద్యం నిమిత్తం ఏ విభాగం ఎక్కడ ఉంటుందో తెలిసేలా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. టాయిలెట్ మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఆస్పత్రిలోని క్రిటికల్ కేర్ భవనం వైపు, పరిపాలన భవనం వైపున సిసి రోడ్లు నిర్వహణకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఆస్పత్రిలోని ప్రధాన ద్వారం వద్ద రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఏ విభాగం ఎక్కడుందని విషయంపై హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి రోగుల సహాయకులకు తెలపాలని అన్నారు. ఆస్పత్రికి 10 ఏసీలు, రేడియాలజీ పోస్టులు వెంటనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ ను కలెక్టర్ ఆదేశించారు. ఆస్పత్రి నుంచి రోడ్డు అవతలకు మెడికల్ కళాశాలకు ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా

# మట్టిలో మాణిక్యం మాస్టర్ రవికుమార్





మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

మధిర శ్రీ చైతన్య పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కొంగల రవికుమార్ అండర్ 17 వెయిట్ లిఫ్టింగ్ స్టేట్ లెవెల్ పోటీలో తృతీయ స్థానం సాధించుకొని తన సత్తా నిరూపించుకున్నాడు. రవికుమార్ తన స్వశక్తితో ఈ పోటీని చాలెంజిగా తీసుకొని అనుకున్న గమ్యాన్ని చేరుకొని అటు తల్లిదండ్రులకు ఇటు తాను చదువుకున్న పాఠశాలకు గొప్ప పేరు తీసుకొచ్చే ప్రయత్నంలో ఎన్నో ఇబ్బందులు ఎదురైనా వాటిని లెక్కచేయక దృఢ సంకల్పంతో గమ్యం చేరుకొని అందరిని ఆశ్చర్యాన్ని కలిగించాడు. ఇలాంటి పోటీ తత్వంతోనే నేషనల్ లెవెల్ లో తన ప్రతిభను నిరూపించుకునే అవకాశం దక్కించుకున్నాడు. ప్రత్యేక అభినందనలు తెలియజేసిన స్పాన్సర్ సనా తాజ్ అండ్ రెడీమెడ్ షోరూమ్

# అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలను అందించేలా కృషి చేయాలి

- రఘునాథపాలెం మండలం జనసేన అధ్యక్షుడు కన్నా డిమాండ్



రఘునాథపాలెం ప్రజా జ్యోతి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 26 నుంచి అమలు కానున్న పథకాలపై గ్రామ సభల్లో ఆరుగ్యారంటీల అమలుపై అధికారులను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ సభలు, గందరగోళం మధ్య కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సభల్లో ప్రజలు, అధికారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంటున్నది. రఘునాథపాలెం మండలం వ్యాప్తంగా రంగనాథపాలెం గ్రామం, చిమ్మపూడి పలు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన లబ్ధిదారులకు రాలేదని ఆత్మీయ భరోసా అర్హులు కాని వారికి ఇచ్చి నిజమైన అర్హులకు ఇవ్వలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు రెండు లక్షల రుణ మాఫీ కాలేదు.. తులం బంగారం ఇవ్వలేదు.. రైతు భరోసాకు ఇంతవరకు జాడ లేదు అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు అర్హులైన లబ్ధిదారులకు ఆత్మీయ రైతు భరోసా జాబితాలో పేర్లు రాలేదని అసలైన లబ్ధిదారులు అధికారులు పై ప్రశ్నల వర్షం కురిపించారు అనంతరం వారు ఎంతో ఓపికగా సమాధానం చెప్తున్నా కొంత మంది మద్యం సేవించి అసభ్యంగా మాట్లాడుతూ ప్రవర్తించడంతో సభ మధ్యలోనే అధికారులు వెనుదిరిగారు గత ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ ఎలా అయితే ఒంటెద్దు పోకడలు చేసిందో ఇప్పటి ప్రభుత్వం చేస్తుంది అర్హులైన లబ్ధిదారులు అందరికీ ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని జనసేన పార్టీ రఘునాథపాలెం మండల అధ్యక్షులు సచ్చు స్రవంత్ ఖన్నా కాంగ్రెస్ ప్రభుత్వాని హెచ్చరించారు ..

# నిరసనలు.. నిలదీతలు మధ్య రసవత్తంగా గ్రామసభలు

-"సర్ది చెప్పే ప్రయత్నం చేస్తున్న అధికారులు.
-నిరసనల మధ్య గ్రామ సభలు.
-మరోమారు దరఖాస్తులు స్వీకరించడంతో శాంతించిన జనం



రఘునాథపాలెం: ప్రజా జ్యోతి

రఘునాథపాలెం, చిమ్మపూడి, మండల వ్యాప్తంగా పలు గ్రామసభలో బుధవారం ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డు, ఆత్మీయ భరోసా పథకాలకు అనర్హులను ఎంపిక చేశారని గ్రామస్థులు ఆందోళన చేశారు. ప్రజాపాలన, కుటుంబ సర్వేలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నామన్నారు. మళ్లీ ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాలని అధికారుల చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులపై ప్రజలు తిరగబడ్డారు. అర్హతలేని వారి పేర్లను జాబితాలో ఎలా నమోదు చేశారని ప్రశ్నించారు. అర్హులైనప్పటికీ తమ పేర్లు జాబితాలో లేవని పలువురు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలంటూ అధికారులతో వాగ్వాదానికి దిగారు. పలచోట్ల గ్రామ సభ నుంచి వెళ్లిపోయిన అధికారులు, సభలో పోలీసులు వచ్చి పరిస్థితిని ఆ గ్రామాలలో అదుపులోకి తీసుకొచ్చారు. లబ్దిదారుల ఎంపిక "సర్ది చెప్పే ప్రయత్నం చేసిన అధికారులు, నాయకులు ఓపికగా గ్రామస్తులకు సమాధానం చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఎటువంటి ఉద్రిక్తత చోటు చేసుకోకుండా పోలీసుల పహారా నడుమ మండల వ్యాప్తంగా గ్రామసభలు కొనసాగుతున్నాయి.

## అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలను అందించేలా కృషి చేయాలనీ

- డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు చింతల.రమేష్ డిమాండ్
-గత పదేళ్లుగా రేషన్ కార్డులు లేక తీవ్రఇబ్బందులు.
-చిమ్మపుడి గ్రామ సభలో అధికారుల నిలదీతా.



రఘునాథపాలెం ప్రజా జ్యోతి

స్థానిక చిమ్మపూడి గ్రామంలో 4 పథకాల అమలు కోసం జరిగిన గ్రామ సభలో గ్రామ ప్రజల తరుపున అధికారులను డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు చింతల.రమేష్ అధికారులను సమస్యలపై నిలదీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బి.ఆర్.యస్ పాలనలో పదేళ్లు రేషన్ కార్డులు రాక తీవ్ర ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డుల పంపిణీకి పూనుకోవడం హర్షి%శీ%చాల్సిన అవసరం ఉందని,కాకపోతే దానిని గ్రామ సభలలో సమాచారం సేకరణ పేరుతో కాలక్షేపం చేయకూడదాని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నూతన రేషన్ కార్డుల పంపిణీ,రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను రాష్ట్ర అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలను అందించేలా అధికారులు కృషి చేయాలనీ ఆయన కోరారు.పథకాలను గ్రామ సభాల పేరుతోనో,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలను కాలయాపన చేయకుండా అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మండల గ్రామ అధికారులు అందరూ పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాల జారీకి ప్రతిపాదనలను అందించాలి
-గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఈ నెల 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ ఫ్లాగ్ హెూస్టింగ్ చేస్తారని అన్నారు. ఉదయం 9.00 గంటలకు పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా జరిగే జిల్లా స్థాయి వేడుకలో జాతీయ సమైక్యతను తెలియజేస్తూ 3 కల్చరల్ ప్రోగ్రాం లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారికి తెలిపారు. గణతంత్ర వేడుకల డయాస్, సీటింగ్ ఏర్పాట్లు పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పకడ్బందీగా చేయాలని ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కు ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, దీనిని అప్రమత్తంగా నిర్వహించాలని అన్నారు. జనవరి 26 నుంచి నూతనంగా ప్రారంభమయ్యే పథకాలకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నమూనాను స్టాల్ లో ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళా శక్తికి సంబంధించిన స్టాల్ ను గ్రామీణ అభివృద్ధి అధికారి సిద్ధం చేయాలని అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బంది ప్రశంసా పత్రాలు అందజేసేందుకు ప్రతిపాదనలు పంపాలని, ఈ జాబితాలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది పేర్లు కూడా పంపాలని, వరదల సమయంలో బాగా పని చేసిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందేలా చూడాలని, స్వాతంత్ర్య సమరయోధులకు వాహనాలు ఏర్పాటు చేసి వేడుకలలో పాల్గొనేలా చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, గణతంత్ర వేడుకలకు అవసరమైన మేర త్రాగునీటి క్యాన్లు ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో ఏర్పాటు చేయాలని తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం పాఠశాల విద్యార్థులను తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని వారికి అవసరమైన ఏర్పాట్లను చేయాలని అదనపు కలెక్టర్ విద్యాశాఖ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డి.ఆర్.ఓ. రాజేశ్వరి, ఆర్డీఓ నరసింహారావు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి పథకాల లబ్ది... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-జాబితాలో పేర్లు లేవని ఆందోళన వద్దు.. అది ప్రాథమిక జాబితా మాత్రమే.. అర్హుల జాబితా కాదు.. కలెక్టర్
-నగరంలోని 28వ డివిజన్ ప్రకాశ్ నగర్ లో వార్డు సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు సంక్షేమ పథకాల లబ్ది అర్హులందరికి అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం నగరంలోని 28వ డివిజన్ ప్రకాశ్ నగర్ లో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో కలెక్టర్ పాల్గొన్నారు. డివిజన్ ప్రజలు తమ సందేహాలను కలెక్టర్ ను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ళు, క్రొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డుల అప్డేట్ లపై కలెక్టర్ స్పష్టంగా వివరించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అర్హులందరినీ ఎంపిక చేసి పారదర్శకంగా ప్రభుత్వ పథకాల అమలు చేయడం జరుగుతుందని, ప్రాథమికంగా ప్రకటించిన జాబితాలో ఒకటి రెండు మిస్ అయినా ఎటువంటి ఆందోళన అవసరం లేదని, దరఖాస్తు అందిస్తే వాటిని విచారించి పథకాల లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఎవరికైనా సొంత ఇండ్లు ఉండి ఉంటే సమాచారం అందిస్తే విచారణ చేస్తామని, ఇండ్లు ఉన్న వారి పేర్లు తొలగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 2023 లో వచ్చిన ప్రజాపాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి కొత్తగా రేషన్ కార్డులు అందించేందుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించి అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన లో వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే సేకరణ వివరాలు, ఇప్పుడు వచ్చిన అప్లికేషన్ లను పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తామని అన్నారు. వితంతువులు, దివ్యాంగులు, అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామని ఇది ప్రామాణిక జాబితా మాత్రమే అని కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని, ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తులు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గజ్జెల లక్ష్మి వెంకన్న, డివిజన్ ప్రత్యేక అధికారి, మునిసిపల్ ఏఇ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు డాక్టర్ మట్టా

సత్తుపల్లి జనవరి22 ప్రజా జ్యోతి .

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు కచ్చితంగా అందుతాయని, కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. బుధవారం పట్టణంలో, మండలంలో గ్రామసభలు ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభలకు ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదలు అభివృద్ధి చెందుతారని, అర్హులకు కచ్చితంగా సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల కాలంలో కొత్త రేషన్ కార్డు లేదు,పెన్షన్స్ లేవు కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన అతికొద్ది కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, నిరుపేదల అభివృద్ధి చెందే విధంగా సంక్షేమ పథకాలు ఉన్నాయని, ఈ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మీకు రాకపోయినా, మళ్లీ వార్డ్ ఆఫీసర్లు మీ ఇంటికి వచ్చి అర్హులైన వారందరి వివరాలు తీసుకుంటారని, సంక్షేమ పథకాలు రాలేదని ఎవరు నిరాశ చెందవద్దు అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి,500 రూపాయలకే గ్యాస్ వంటి పథకాలు మీకు రాకపోయినా మళ్లీ అప్లై చేసుకొని లబ్ధి పొందాలని వార్డు ఆఫీసర్లకు,మున్సిపల్ సిబ్బందికి తెలియజేశారు. ప్రజల పట్ల మర్యాదగా ప్రవర్తించి వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అన్నారు. ఒక్కొక్క ఇంటిలో మూడు ఫ్యామిలీలు ఉన్నాయని వారు కూడా వివరాలు ఇవ్వాలని ఆయన తెలియజేశారు. ప్రజలు అభివృద్ధి చెందటమే మా ధ్యేయం, సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమనంద్ బాబు, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, తోట సుజల రాణి, గొర్లమారి







రామ్మోహన్ రెడ్డి, కమల్ పాషా, గంగ్ర విజయసారధి రెడ్డి, మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్,యూనిస్,వంగరీ రాకేష్,రఫీ,గ్రాండ్ మౌలాలి, కొప్పుల నరేందర్ రెడ్డి, తమ్మిశెట్టి గణేష్,పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమగ్ర సస్యరక్షణ చర్యల తోటే నల్లి నల్లతామర నివారణ చర్యలు చేపట్టాలి

- తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు కొండ లక్ష్మణ్

పాలేరు జనవరి22 ప్రజా జ్యోతి





కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన పరిశోధన స్థానం కొండమల్లేపల్లి సీనియర్ సైంటిస్ట్ (ఎంటమాలజీ) డాక్టర్ రాజా గౌడ్, జే.వి.ఆర్. ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త కత్తుల నాగరాజు, మధిర ఉద్యాన అధికారి విష్ణు, పాలేరు ఉద్యాన అధికారి అపర్ణ, ఖమ్మం జిల్లాలో చింతకాని మండలంలో వందనం, కొదుమూరు గ్రామాలు, ఖమ్మం రూరల్ మండలంలో ముత్తగూడెం, తిరుమలాయపాలెం మండలంలో పిండిప్రోలు గ్రామాల్లో మిరప తోటలను సందర్శించారు.ఈ క్షేత్ర పర్యటనలో మిరప తోటల్లో నల్ల తామర ఎర్ర నల్లి పురుగు, కాయ కుళ్ళు తెగులు ఆశించినట్లు తెలిపారు. నల్ల తామర పురుగులు మిరపలో అక్టోబర్ మాసం నుంచి ఆశించి, జనవరి ఫిబ్రవరి మాసంలో ఎక్కువగా వృద్ధి చెంది పూలను లేత చిగుర్లను నాశనం చేస్తూ, ఆకులపై రసం పీల్చడం వల్ల పైముడత లక్షణాలు కనిపిస్తాయని, కాయ దిగుబడులు తగ్గేలా చేస్తాయని తెలిపారు. ఈ పురుగు గత మూడు-నాలుగు సంవత్సరాలుగా మిరప పంటలను నష్టపరుస్తోందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ పురుగు ఉధృతి అంతటా ఉన్నప్పటికీ, కొన్ని తోటలలో మాత్రమే అధికంగా ఉందని, ఈ పురుగు పోయిన ఏడాది డిసెంబర్ మాసంలో పూత, కాయ దశలో విపరీతంగా ఆశించి, తీవ్రనష్టం కలిగించినప్పటికి, ఈ సంవత్సరం మాత్రం మొదటి కోత అనంతరం ఆశించడం వలన పంట నష్టం తక్కువగానే ఉన్నదని, దీని నివారణకు రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలని తెలిపారు. దీని నివారణకు రసాయనిక పురుగు మందులైన ఎసిఫేట్ 1.5 గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా ఫిప్రోనిల్ 1 మీ.లీ. ఒక లీటర్ నీటికి లేదా తయోమితాక్సాం 1.5 గ్రామ్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. నల్ల తామర పురుగు నివారణకి రసాయనక మందులతో పాటు వేప సంబంధిత కీటక నాశనలైన వేప నూనె మరియు వేప కషాయ ద్రావణం పిచికారి చేయడం వల్ల వేప యొక్క సహజ కీటకనాశిని గుణాల వల్ల ఈ పురుగుల గుడ్ల దశలను మరియు పిల్ల పురుగుల దశను సమర్థవంతంగా నివారించవచ్చని, పురుగుమందుల అవశేషాలను తగ్గించవచ్చని, పంట పెట్టుబడి ఖర్చును తగ్గించవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. అదేవిదంగా నీలిరంగు జిగురు అట్టలను ఒక ఎకరంలో 40 నుండి 50 చోట్ల పెట్టినచో వాటికి ఆకర్షించబడి నల్లి పురుగులు చనిపోతాయని తెలిపారు. ఎర్రనల్లి నివారణకు నీటిలో కరిగే గంధక మూడు గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా ప్రొఫార్గేట్ 1 ఎం.ఎల్ ఒక లీటర్ నీటికి లేదా దయాఫెంతియురాన్ 240 ఎం.ఎల్ ఒక ఎకరానికి, ఇసోసైక్లోసిరం 80 ఎం.ఎల్ ఒక ఎకరానికి కలిపి పిచికారి చేసినచో ఎర్రనల్లిని సమర్థవంతంగా అరికట్టవచ్చు. ఈ క్షేత్ర పర్యటనలో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు, ఖమ్మం ఉద్యాన అధికారులు, ఆయేషా ఫాతిమా, వ్యవసాయ విస్తరణ అధికారిణి, రైతులు కురవపల్లి శ్రీను, ఆవుల పిచ్చయ్య, మలోత్ నరేష్, లకవాత్ శ్రీను, నర్సిరెడ్డి, పసుపులేటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో

- కే రామ్ గోపాల్ రెడ్డి







ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

బుధవారం జిల్లా సంక్షేమ అధికారి కే రామ్ గోపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు %మీజా% గవర్నమెంట్ హైస్కూల్లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ర్యాలీ మరియు డాన్స్ కాంపిటీషన్స్ నిర్వహించి పిల్లలకు బహుమతులు అందించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త ఎస్ డి సమీన్ బేటి బచావో బేటి పడావో ప్రతిజ్ఞ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బాల్య వివాహాల వలన వారి చదువు ఆగిపోవడం, లేదా అర్థవంతమైన పనిలేకపోవడం వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది, బాల్య వివాహం లింగ వివక్ష, జబ్బులు, బీదరికమనే క్లిష్టమైన విష వలయం గా నిర్లక్ష్యానికి లోనౌతారని, లేత వయస్సులో వివాహాలు జరగడం వల్ల కాన్పు కష్టం కావటం వల్ల ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో ఉన్నాయని వాటిని తగ్గించుకోవడం లక్ష్యంగా పెట్టుకోవాలని వివరించారు. మహిళా సాధికారత జిల్లా సమన్వయకర్త ఎస్.డి. సమీన్ జెండర్ స్పెషలిస్ట్, పి. ప్రమీల ఎస్.ఎఫ్.ఎల్ కే. సతీష్, అకౌంట్ అసిస్టెంట్, అక్బర్ సలీమ్, టి.నాగేంద్ర, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రాజేంద్ర ప్రసాద్ అండ్ టీచర్స్, ఐసీడీఎస్ సూపర్వైజర్ రాధిక, అంగన్వాడీ టీచర్లు, శక్తి సదన్ సూపరింటెండెంట్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలో టీబీ, ఎయిడ్స్ పై కరపత్రాలు పంపిణి




మధిర ఆర్సి ప్రజా జ్యోతి

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ తరపున జిల్లా మాస్ మీడియా విభాగం నుండి కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం ల ద్వారా ప్రజలకు అందిస్తున్న పలు ఆరోగ్యరక్షణ పథకాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బానోత్ కళావతి బాయ్, డిప్యూటీ డి ఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ సైదులు సూచనల మేరకు ప్రజా ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా జన సమూహ ప్రాంతాల్లో మండల పరిధిలో పీహెచ్ సి దెందుకూరు వైద్యులు డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వడ్డముడి వెంకటేశ్వర్లు ద్వారా రోజువారీ విధినిర్వహణలో భాగంగా రాయపట్నం గ్రామ సందర్శన సందర్భంగా ఆరోగ్య పరివేక్షకులు లంకా కొండయ్య, హెచ్ఎస్ సుబ్బలక్ష్మి పారా మెడికల్ బృందం సంయుక్తంగా గ్రామసభలో హాజరైన ప్రజలకు టీబీ (క్షయ వ్యాధి ) హెచ్ఐవి /ఎయిడ్స్ వ్యాధుల పై అవగాహన కర పత్రాలు ప్రత్యేకముగా లంకా కొండయ్య ఫ్లెక్సీ బ్యానర్ లు ద్వారాసంపూర్ణంగా ఈ జంట జబ్బులు గురించి అవగాహన పరిచినారు. అదేవిధంగా కరపత్రాలను మధిర కిండ్లీ స్వచందసంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి అనూష అవగాహన నిమిత్తం ముద్రించి లంకా కొండయ్యకు అందజేయ గా వాటిని జనసమూహం లో పంచుతూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవపురం సబ్ సెంటర్ ఎఎన్ఎమ్ విజయకుమారి ఆశ కార్యకర్తలు నానమ్మ విజయ, గ్రామ యూత్ ఐకేపీ జీపి సిబ్బంది గ్రామ ప్రజలు తది తరులు పాల్గొన్నారు.

## క్యాట్ ఒలంపియాడ్ ఎగ్జామ్ లో శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి

మధిర ఆర్సి ప్రజా జ్యోతి



2024 సెప్టెంబర్ నెలలో జరిగిన క్యాట్ ఒలంపియాడ్ పరీక్షకు మొత్తం 154 మంది విద్యార్థులు హాజరు కాగా,వారిలో 54 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనపరిచి సెకండ్ లెవెల్ కి సెలెక్ట్ కావడం జరిగింది.ఈ విద్యార్థులకు డిసెంబర్ నెలలో లెవెల్ -2 పరీక్ష నిర్వహించగా 48 మంది విద్యార్థులు లెవెల్ -2 లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు.వీరిలో ఆరుగురు విద్యార్థులు 1)శశి వరుణ్,2) సాయి మణికంఠ,3) అనీసతభసం,4)షణ్ముఖ సాయి,5)పవన్,6)రోహన్ దాస్ ,విద్యార్థులు క్యాష్ ప్రైస్ మరియు గోల్డ్ మెడల్ సాధించగా,మిగతా 42 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్స్ ను సాధించి మధిరలో మాకు లేరు ఎవరు సాటి అని మరొక్కసారి రుజువు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీమతి మల్లేంపాటి శ్రీవిద్య,ఏ.జీ.ఎం శ్రీ చేతన్ మథూర్,అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీ.ఎం.కృష్ణ రావు,ప్రిన్సిపాల్ శ్రీమతి ఆకెళ్ళభారతి,డీన్.ప్రసాద్ రావు, సి.ఇన్చార్జ్ తిరుపతిరావు, ఒలంపియాడ్ ఇన్చార్జ్ రాజు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విజేతలకు శుభాభినందనలు తెలియజేస్తూ ఈ సక్సెస్ ను మరింత ముందుకు తీసుకువెళ్లాలని శ్రీ చైతన్య నలుమూలల ప్రతిధ్వనించాలని ఆకాంక్షించారు.

## టీయూ డబ్ల్యూ జె (ఐజేయు) డైరీ ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టి యు డబ్ల్యూ జే -ఐ జే యు )డైరీ ని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం తన చాంబర్లో ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల కోసం, సమస్యల కోసం పోరాడుతున్న యూనియన్ పనితీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రాంనారాయణ, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు ,స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఉపాధ్యక్షులు మైసా పాపారావు ,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఉపాధ్యక్షులు మామిడాల భూపాలరావు, టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు మైనుద్దీన్ ,నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, జనార్ధన చారి,కళ్యాణ్, సత్యనారాయణ, మేడి రమేష్, బుర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులను పెట్టి గ్రామసభలు నిర్వహించడం సరికాదు

**-సిపిఎం రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి**



రఘునాథపాలెం ప్రజా జ్యోతి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలులో భాగంగా రఘునాథపాలెం మండలాల్లో గ్రామాల్లో పెట్టిన గ్రామసభ లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కార్యక్రమంలో పోలీసులను పెట్టి నిర్వహించటం సరైన పద్ధతి కాదని సిపిఎం రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్హత కలిగిన పేదలను దరఖాస్తు చేసుకోనీయకుండా సమస్యల పైన అధికారులని అడగనీయకుండా వివరాలు తెలుసుకునేకుండా పోలీసులను ఉపయోగించడం ఎట్లాంటి వైఖరు జిల్లా మంత్రి చెప్పాలన్నారు. పోలీసులను పెట్టి గ్రామసభలు నిర్వహించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారన్నారు. గ్రామసభలు పోలీసులు లేకుండా నిర్వహించే పరిస్థితి లేదంటేనే ప్రజల్లో వ్యతిరేకతను అర్థం చేసుకోవచ్చని వారు తెలియజేశారు. మండలంలో జరిగిన అన్ని గ్రామపంచాయతీలో గ్రామసభల్లో ప్రజలు తమ నిరసనలను తెలియజేశారని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం లబ్ధిదారుల ఎపిక ప్రక్రియ పక్కదారి పట్టకుండా సరైన పద్ధతిలో చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఒక ప్రకటనలో తెలియజేశారు.

# రసాభాసగా కోమట్లగూడెం గ్రామసభ

**-ఒకరిపై ఒకరు చేయి చేసుకున్న వ్యక్తులు.**
**-తప్పులతడకగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను నిలదీసిన ప్రజలు.**
**-అధికారుల ముందే స్థానిక నేతల వాదులాట.**
**-గందరగోళంగా గ్రామసభ.**



కారేపల్లి, జనవరి22, ప్రజా జ్యోతి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు సంక్షేమ పథకాల ఎంపిక ప్రక్రియ కొరకు సింగరేణి మండల పరిధిలోని కోమట్ల గూడెం గ్రామపంచాయతీలో బుధవారం ఏర్పాటుచేసిన గ్రామసభలో కాంగ్రెస్ కార్యకర్తలు ఒక వర్గం వారి లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇళ్లు ప్రకటించారని ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ చేయి చేసుకున్నారు. బుధవారం మండలంలోని 41 గ్రామపంచాయతీలకు గాను 14 గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొరకు అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభ నిర్వహించిన కోమట్లగూడెం గ్రామపంచాయతీ సభలో అధికారుల సాక్షిగా గొడవలు జరిగి ఉద్రిక్తంగా మారింది. అలాగే ఎర్రబోడు, మాణిక్యారం, సీతారాంపురం గ్రామాలలో అనర్హులకు లిస్టులలో అవకాశం కల్పించి అర్హులను ఎంపిక చేయటంలో అధికారులు విఫలమయ్యారని నిరసనలు వ్యక్తం చేసి అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. అధికారులు అర్హుల అందరిని కొత్తగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించిన వెంటనే కొంతమంది నూతనంగా దరఖాస్తులు అందజేశారు. సంబంధిత గ్రామసభలలో అధికారులు ప్రజలకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ప్రజల నిరసన మధ్య సమావేశాలను ముగించారు. గ్రామసభలలో మండల ప్రత్యేక అధికారి జి. గంగాధర్, ఎంపీడీవో జి. సురేందర్, తహసిల్దార్ ఎస్.సంపత్ కుమార్, ఏవో బట్టు అశోక్ కుమార్, ఎంఈఓ జయరాజు, ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ తోపాటు పలువురు అధికారులు, ఆయా గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పేషంట్ కి ఎల్ ఓసి అందించిన ఖమ్మం ఎంపీ

**-కృతజ్ఞతలు తెలిపిన బాదిత కుటుంబ సభ్యులు.**



కారేపల్లి, జనవరి 22, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన పెరంపల్లి వెంకయ్య గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులు ఎంపీ రఘురాంరెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ఎంపీ ప్రభుత్వం నుండి రెండు లక్షల 50 వేల రూపాయలు ఎల్ వో సి ని మంజూరు చేయించారు. బుధవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో సింగరేణి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు ఎల్ఓసి చెక్కును కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా బాదిత కుటుంబ సభ్యులు ఎంపీ రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరావు, గుగులోత్ శ్రీను, దేగల ఉపేందర్, తోగర శ్రీను, క్యాంప్ కార్యాలయం భాద్యులు కొప్పెర చంద్రశేఖర్, పిఏ లక్ష్మణ్ తదితరులుపాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ

**-అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం.**
**-ఎంపిఓ, ఎం. రవీంద్ర ప్రసాద్.**




**కారేపల్లి,జనవరి 22, ప్రజా జ్యోతి:**

**తెలంగాణ**రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియలా కొనసాగుతాయని అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరడమే ప్రభుత్వ లక్ష్యమని సింగరేణి మండల పంచాయతీ అధికారి ఎం .రవీంద్ర ప్రసాద్ అన్నారు.సింగరేణి మండలం కొత్త తండా, మంగలి తండా పంచాయతీలలో ఈ నెల 26వ తేదీన అమలు కానున్న నాలుగు ప్రజా సంక్షేమ పథకాలకు సంబంధించి గ్రామ సభలు నిర్వహించారు.కొత్త తండా గ్రామ సభ పంచాయతీ కార్యదర్శి హరి నాయక్, మంగళ్ తండా పంచాయతీ కార్యదర్శి మోహన్ బాబు పర్యవేక్షణలో గ్రామసభలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఎంపీఓ రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ జాబితాలోని లబ్ధిదారుల ఎంపికపై అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలో తెలిపితే విచారణ నిర్వహించి అర్హులకు అవకాశం ఇస్తామన్నారు.నాలుగు పథకాలకు సంబంధించి అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.వీటి పరిశీలనకై మండల పంచాయతీ స్థాయి అధికారులు నివేదిక తయారుచేసి జిల్లా అధికారులకు పంపుతామన్నారు.జాబితాలో రానివారు ఎవరు ఆందోళన పడవద్దని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన యందు పథకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.2023ు 2024 సంవత్సరంలో 20 రోజులపాటు ఉపాధి హామీ పనులు చేసిన వారి జాబితా కనుగుణంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి పిసా కమిటీ సభ్యుడు ధారావత్ మంగీలాల్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధారావత్ వినోద్,సురేష్,ఏఈఓ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ

**-సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు.**



**కారేపల్లి, జనవరి22, ప్రజా జ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాల ప్రక్రియ నిరంతరంగా ఉంటుందని కారేపల్లి సహకార పరపతి సంఘం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు భానోత్ రామ్మూర్తి నాయక్ అన్నారు. బుధవారం సింగరేణి మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలైన ప్రతి ఒక్కరికి ఇవ్వడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా ఉపాధి హామీ పథకంలో పనిచేసిన అనేకమంది పేర్లు రాలేదని తమ దృష్టికి వచ్చిందని, వారందరూ గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని ఇప్పటికే అధికారులు తెలిపారన్నారు. గ్రామ సభలలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ పథకం వర్తింపజేసేలా ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు. పార్టీ చూసి సంక్షేమ పథకాలు వర్తింపజేసే నైజం కాంగ్రెస్ ప్రభుత్వానిది కాదన్నారు. ప్రజా పాలన ఏంటో సంవత్సర కాలంలోనే అనేక పథకాలను పారదర్శకంగా ప్రజలకు దరి చేర్చి చూపించిందన్నారు. పథకాల ప్రక్రియ నిరంతరంగా ఉంటుందని, ఒక గ్రామ సభతో ముగిసే విషయం కాదని ప్రజలందరూ గుర్తుంచుకోవాలన్నారు. పథకాలను పారదర్శకంగా ప్రజలకు అందించేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సభలలో అధికారులకు సహకరించి అర్హులైన వారందరూ లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగండ్ల జగన్, మండల నాయకులు గుండ్ల జగన్నాథం, అజ్మీర్ ఈర్యా, వాంకుడోత్ బధ్యానాయక్, వాంకుడోత్ నరేష్, కుమ్మరికుంట్ల ఉపేందర్, బానోత్ పవన్, బోడ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**-కాంగ్రెస్ నాయకుల ఒత్తిడికి అధికారులు తలంచొద్దు.**
**-బిఆర్ఎస్ నాయకులు కొమ్ము వీరబాబు**



**తిరుమలాయపాలెం, జనవరి 22, ప్రజా జ్యోతి :**

ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడం కొరకు సోమవారం నుండి నిర్వహిస్తున్న గ్రామసభలలో ప్రభుత్వంతో పటు అధికారులకు కూడా తీవ్ర వ్యతిరేకత వస్తుంది. ప్రభుత్వ పథకాలు కేవలం కాంగ్రెస్ నాయకులకే అందుతున్నాయని, ప్రజలు తీవ్ర ఆందోళనలు చేస్తున్నారు. ఏ పథకంలో చూసిన కాంగ్రెస్ నాయకుల పేర్లు ఉంటున్నాయని, ఒక్కో గ్రామంలో ఒక్కో కుటుంబానికి ఇద్దరికీ పథకాలు వర్తించే విధంగా వారిని అర్హుల జాబితాలో చేర్చారని ఆందోళనకు దిగుతున్నారు. అయితే బుధవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో తాహసిల్దార్ పీవీ రామకృష్ణ సమక్షంలో నిర్వహించిన గ్రామ సభలో బిఆర్ఎస్ నాయకులు కొమ్ము వీరబాబు అధికారులను నిలదీశారు. కాంగ్రెస్ నాయకుల ఒత్తిడికి అధికారులు తలంచొద్దని, ప్రభుత్వ పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందే విధంగా అధికారులు కృషి చేయాలని, ఇప్పటికే ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనే ప్రచారం జరుగుతుందని, ఈ ప్రచారాలను ప్రజల నుండి వేరు చేయాలంటే ప్రభుత్వ పథకాలు అర్హులైన పేద ప్రజలకే అందాలని ఆయన కోరారు.

## అర్హుల దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ

**- పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**



**కారేపల్లి,జనవరి 22, ప్రజా జ్యోతి:**

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చేస్తామని, ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదు,దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియఅని రాష్ట్ర సమాచార రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం ఇల్లందు పట్టణంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా సింగరేణి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువయ్యే దిశగా కృషి చేయాలని ఇమ్మడితో అన్నారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరావు, దేగల ఉపేందర్,తోగర శ్రీను,దూడ అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే లక్ష్యం

**-మెరుగైన విద్యాబోధనతోనే విద్యార్థులలో పెరగనున్న మేధస్సు.**




**కారేపల్లి జనవరి 22, ప్రజా జ్యోతి:**

ప్రభుత్వ రంగ విద్యా పరిరక్షనే ధ్యేయంగా ఉపాధ్యాయులు పనిచేసి విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఎలమద్ది వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జడ్పీహెచ్ఎస్ కారేపల్లి పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలని కొద్ది రోజులలో జరగబోయే వార్షిక పరీక్షలను విద్యార్థులు బాగా రాసి విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయ కుమారి కళాశాలలో సీసీ కెమెరాలు కొరకు సహాయం చేయాలని కోరగా పిఆర్టియు అధ్యక్షులు వై. వెంకటేశ్వర్లు స్పందించి వెంటనే పదివేల రూపాయల చెక్కును వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు దెబ్బ శ్రీనివాసరావు సింగరేణి మండల అధ్యక్షులు గుడి శ్రీనివాసరావు, బాలిన వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ నగరంలో దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

-ఎస్సై ఎన్ ,రాజారాం.




కారేపల్లి, జనవరి 22, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని గాంధీనగరము (కోమట్ల గూడెం) బుధవారం ప్రజా సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో వేదిక పైన ఉన్న కాప చంద్రశేఖర రావు ఇతను ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఇతను ఎందుకు వేదికపైన ఉన్నావని అదే గ్రామానికి చెందిన ఈసాల వెంకన్న తండ్రి బుచ్చయ్య అనే వ్యక్తి సభాముఖంగా పైకి వెళ్లి కాపా చంద్రశేఖర్ గల్లా పట్టి చేయి చేసుకోవడం జరిగింది. ఈ విషయమై వెంకన్న పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామనీ కారేపల్లి ఎస్సై ఎన్ రాజారామ్ తెలిపారు. గ్రామసభలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు కారకులైనచో వారిపై చట్టరీత్యా చర్య తీసుకోబడునని ఆయన పేర్కొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించాలి



తిరుమలాయపాలెం, జనవరి 22, ప్రజా జ్యోతి :

అర్హత కలిగిన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా ప్రజలకు అందించాలని భారతీయ గోర్ బంజారా పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బానోత్ సీతారాం నాయక్ డిమాండ్ చేశారు బుధవారం మండల పరిధిలోని పడమటి తండా లో జరిగిన ప్రజా పాలన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి 12,000 వేల రూపాయలు ఎటువంటి షరతులు లేకుండా బేషరతుగా ఇవ్వాలని రైతులందరికి రుణమాఫీ కాలేదని రుణమాఫీ కానీ రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో భారతీయ గోర్ బంజారా పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బానోత్ సీతారాం నాయక్, తిరుమలాయపాలెం మండలం అధ్యక్షుడు బాదావత్ రాందాస్ నాయక్, గ్రామ పెద్దలు భూక్య ప్రవీణ్, ఇస్లావత్ కోటి, ఇస్లావత్ మోహన్, గుగులోతు రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారు అప్లై చేసుకోండి

-సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందాలి: ఆర్డిఓ

కల్లూరు జనవరి 22(ప్రజా జ్యోతి):

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ ఫలాలు అర్హులు అందరికీ పారదర్శకంగా అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని ఆర్డీవో రాజేంద్ర గౌడ్ అన్నారు.బుధవారం చంద్రుపట్లలో నిర్వహించిన గ్రామ సభకి ముఖ్య అతిథులుగా ఏఎంసి చైర్మన్ భాగం నీరజ,కల్లూరు డివిజనల్ అధికారి రాజేంద్ర గౌడ్ హాజరై వారు మాట్లాడుతూ గ్రామసభలోని ప్రజల అందరి సమక్షంలో సంక్షేమ పథకాల విధివిధానాలు తెలియజేసి,గతంలో చేసినటువంటి అర్జీలను పరిశీలించి లబ్ధిదారులను అర్హుల జాబితా ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రభుత్వం ఇచ్చిన విధివిధానాల ప్రకారం అర్హులై ఉండి లిస్టులో పేర్లు రానివారు ఉంటే అధైర్య పడకుండా దరఖాస్తు చేసుకోవచ్చని, ఇప్పుడే ఫైనల్ కాదని,తమ దరఖాస్తులను గ్రామపంచాయతీ కార్యదర్శి లేదా ఎమ్మార్వో ఆఫీస్ లో ఇవ్వాలని తెలియజేశారు.ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలు అందరికీ అందాలని ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని,ప్రజలు అధైర్య పడకుండా అధికారుల సమన్వయంతో సంక్షేమ పథకాలు అందుకొని ఆనందంగా ఉండాలని తెలియజేశారు.గ్రామసభలు నిర్వహించి,పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇల్లు,ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఈ పథకాలన్నీ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ పుల్లారావు,అధికారులు స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు,పంచాయతీ కార్యదర్శి జొన్నలగడ్డ లక్ష్మణరావు,ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత,ఏఈఓ శిరీష, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు,అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ,ముఖ్య నాయకులు,గ్రామ పంచాయతీ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.







# ప్రజా పాలనా ప్రభుత్వ పాలనా రసాభాసగా మారిన తిరుమలాయపాలెం మండలం గ్రామసభలు

-అర్హుల పేర్లు ఎందుకు లిస్టులో రాలేదంటూ ఆగ్రహం

- భూ సర్వేలో అధికార జోక్యం ఏకపక్షంగా సర్వే నిర్వహించారని ఆగ్రహం వ్యక్తం చేసి అధికారులను నిలదీసిన

-టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న

తిరుమలాయపాలెం, జనవరి 22, ప్రజా జ్యోతి :



కాంగ్రెస్ ప్రవేశ పెట్టబోతున్న సంక్షేమ పథకాలకు సంబంధించి ఏర్పాటు చేసిన గ్రామసభలు రసాభాసగా మారాయి. అర్హుల పేర్లు లిస్టు లో రాలేదంటూ ప్రజలు అధికారులను ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా రెండో రోజు కూడా ప్రజా పాలన గ్రామసభలు రసభసగా జరిగాయి. గ్రామసభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు సంబంధించి గ్రామసభలో దరఖాస్తులు అధికారులు తీసుకోనన్నారు. కానీ గత కొన్ని రోజులలో సోషల్ మీడియాలో రేషన్ కార్డుల లిస్టు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లిస్టు చక్కర్లు కొట్టిన నేపథ్యంలో తమ పేర్లు లేని గ్రామస్తులు అనేకమంది గ్రామసభ వద్దకు చేరుకొని ఆ లిస్టులో మా పేరు ఎందుకు లేదని నిలదీశారు. ఆ లిస్టు ఫైనల్ కాదని అధికారులు ఎంత మొత్తుకుంటున్నా గ్రామస్తులు వినకుండా ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హత ఉన్న మా పేరు లేకుండా అనర్హత ఉన్న వాళ్ళ పేర్లు ఎలా ఉన్నాయి అంటూ తిరుమలాయపాలెం, బీరోలు, జల్లే పల్లి, ఏలువారి గూడెం, మేడిదపల్లి గ్రామలలో గ్రామ సభల్లో గ్రామస్తులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. అధికారులు, నాయకులు ఓపికగా గ్రామస్తులకు సమాధానం చెప్పే ప్రయత్నం చేసారు. జల్లేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కలగజేసుకొని రాని వాళ్ళు మరల దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతరం ప్రక్రియ అని తప్పనిసరిగా సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఏటువంటి ఉద్రిక్తత చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీవో షేక్ సిల్వర్ సాహెబ్, డిప్యూటీ తాసిల్దార్ కనకం నరసింహారావు, ఎంపీఓ సూర్యనారాయణ, ఏవో నారెడ్డి సీతారాం రెడ్డి, ఆర్ ఐ వీరయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శులు స్నేహలత, ఎన్ రమేష్,ఎం మాధవి, వి కోటేశ్వరావు, ఎస్ రఘునాధరావు, మిరియాల విక్రమ్ రెడ్డి, వెన్నం సుధాకర్ రెడ్డి, వంచర్ల సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, షేక్ జాన్ బాబు, ముదిరెడ్డి, మోహన్ రెడ్డి, యల్మారెడ్డి రెడ్డి, అశోక్ రెడ్డి, గాజులు ఉపేందర్, రేఖ వినోద్ కుమార్, గాజుల శ్రీరాములు, పడిశాల వెంకన్న, గుగులోత్ బావు, పోట్ల కిరణ్, మాజీ సర్పంచ్ బానోత్ వెంకన్న, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాష బోయిన వీరన్న, దివ్వెల శ్రీనివాస్, నాగండ్ల ఉపేందర్, పోట్ల జగదీష్, కనుమర్లపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హుల ఎంపిక

**-పథకాల అమలు నిరంతర ప్రక్రియ**

**-పెనుబల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలలో పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్: రమేష్**

**పెనుబల్లి, జనవరి 22, ప్రజాజ్యోతి :**







పెనుబల్లి మండల కేంద్రంలోని పెనుబల్లి గ్రామంలో బుధవారం గ్రామసభ సజావుగా సాగింది. ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని స్పెషల్ ఆఫీసర్ రమేష్ అన్నారు. పెనుబల్లి గ్రామంలో నాలుగు నూతన పథకాల అమలుపై నిర్వహించిన గ్రామసభలో ఈ సందర్భంగా పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న నాలుగు పథకాల అర్హుల ప్రాథమిక జాబితాను పరిశీలించి చేర్పులు, మార్పులు ఏవైనా ఉంటే చర్చ పెట్టుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల మార్గదర్శకాలను గ్రామ సభలో అధికారుల ద్వారా తెలుసుకొని దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. 4 నూతన కార్యక్రమాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన చేసి లబ్ధిదారుల యొక్క ప్రాథమిక జాబితా గ్రామసభలలో పెట్టామని, ఎక్కడ ఎటువంటి దాపరికాలు లేకుండా, పూర్తి పారదర్శకంగా ప్రజలకు తెలిసేలా పథకాల అమలు ఉంటుందని, జాబితాలో అనర్హులు ఎవరైనా ఉంటే వివరాలు అందించాలని మళ్లీ విచారణ చేయిస్తామని అన్నారు. ప్రాథమిక జాబితాలో అర్హులు ఎవరైనా లేని పక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి కి లేదా ఎంపీడీవో కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయాలలో ఉన్న ప్రజా పాలన కేంద్రాలలో మళ్లీ దరఖాస్తులను తీసుకుంటున్నామని మండల తాసిల్దార్ గంటా ప్రతాప్ తెలిపారు. ఈ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి పథకాల లబ్ది చేకూరుస్తామని అన్నారు. గ్రామ సభలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. జాబితా లో పేర్లు సరిచూసుకోనుటకు, జాబితాలో పేర్లు లేని వారికి దరఖాస్తు పెట్టుకొనుటకు అధికారులు సహకరించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల తహశీల్దార్ గంటా ప్రతాప్, స్పెషల్ ఆఫీసర్ రమేష్, పెనుబల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ముస్తఫా, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరావు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 10లోపు అందుబాటులోకి

**-మంత్రులు, పొంగులేటి తుమ్మల ఆదేశాలతో శరవేగంగా పనులు**

**- రూ.37 కోట్లతో 3 మార్కెట్ అప్రోచ్ రోడ్లకై ప్రభుత్వానికి నివేదిక**

**- విలేకరుల సమావేశంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు**

**పాలేరు జనవరి22 ప్రజా జ్యోతి**



మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల ఆదేశాలతో మద్దులపల్లి మార్కెట్ ని రైతుల సౌకర్యార్థం ఫిబ్రవరి 10లోపు అందుబాటులోకి తీసుకువస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి పంచాయతీ పరిధిలోని నిర్మాణం జరుగుతున్న మార్కెట్లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం నగరంలోని మార్కెట్ను ఆధునీకరణ చేస్తుండటంతో రైతులకు మద్దులపల్లి మార్కెట్ను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు శరవేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. ఎన్ఎస్పి భూమి పై ఉన్న అడ్డంకులు తొలగిపోయాయని ఆ భూమిని రెవెన్యూ ఆధ్వర్యంలో మార్కెట్ కు అప్పగించనున్నారు. మార్కెట్ ప్రారంభోత్సవంతో పాటు కార్యకలాపాలకు కొనసాగడంలో కావాల్సిన మెకానిజంపై మార్కెట్ పాలకవర్గం ఆధ్వర్యంలో తీర్మానం చేసినట్టు తెలిపారు. మద్దులపల్లి టు మార్కెట్ , ఆటోనగర్ టు మార్కెట్ , గొల్లగూడెం టు మార్కెట్ వరకు ఉన్న ఈ మూడు రోడ్లు 100 అడుగులు,డివైడర్ తో ఏర్పాటు జరగనున్నాయన్నారు. దీనిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అందులో భాగంగా ఆర్ అండ్ బి అధికారులు ఎస్టిమేషన్ కూడా వేశారన్నారు. రూ . 37 కోట్ల వ్యాయామంతో నిర్మించనున్న రోడ్ల ప్రపోజల్ ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. కావున త్వరితగతిన సంబంధిత పనులు సైతం ప్రారంభం కానున్నాయని రైతులు మార్కెట్ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ పంతులు నాయక్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ , కందుకూరి వెంకటనారాయణ, ఏటుకూరి సుధాకర్, మండల నాయకులు గునిగంటి సురేష్, కళ్లెం శేశిరెడ్డి, కొక్కు రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల కనుసన్నల్లో శంషాబాద్ ఎయిర్ పోర్ట్




**జనవరి 22, ప్రజాజ్యోతి :**

గణతంత్ర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్పోర్టుకు నిఘువర్గాలు రెడ్ అలర్ట్ ప్రకటించాయి.జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా వేడుకలకు సిద్ధమవుతోంది.ఈ సందర్భంగా పోలీసులు భద్రతా అధికారులు కూడా అప్రమత్తం అయ్యారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టులో నిఘా వర్గాలు రెడ్ అలెర్ట్ అయ్యారు. ఈ నెల 30 వరకు ఎయిర్ పోర్ట్?లో రెడ్ అలెర్ట్ కొనసాగుతుందని తెలిపారు. ఈనెల 30 వరకు ఎయిర్ పోర్ట్?కు సందర్శకులు ఎవరు రావద్దని ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా సిఐఎస్ఎఫ్ భద్రతా అధికారులు ఎయిర్ పోర్టులో భద్రతను కట్టు దిట్టం చేశారు. ఎయిర్ పోర్ట్ ప్రధాన దారిలో బాంబ్ స్క్వాడ్ డాంగ్ స్క్వాడ్ తనిఖీలు చేపడుతున్నారు.ఎయిర్ పోర్ట్కు వచ్చే వాహనాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. అనుమానం వచ్చిన వాహనాలను ఆపి తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తున్నారు. ఎయిర్పోర్ట్కు వచ్చే సందర్శకులకు అనుమతి నిరాకరించారు అధికా రులు.. అనుమానితులు అనుమానిత వస్తువులు అనుమానిత వాహనాలు కనిపిస్తే క్షుణ్ణంగా పరిశీలిస్తు న్నారు..

## ఉద్యోగాలు ఇప్పిస్తామని యువత వద్ద లక్షల రూపాయలు వసూలు చేసిన నకిలీ జడ్జి అరెస్ట్

**జనవరి 22, ప్రజాజ్యోతి :**

ముద్దాయిని తెలంగాణ రాష్ట్రంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ గ్రామానికి చెందిన సామంతుల నరేందర్ గా గుర్తింపు.

ఇదే కోవలో ఏలూరు నగరంలోని కొత్తపేటకు చెందిన నామాల నిర్మల అలియాస్ సామంతుల నిర్మలను మ్యాట్రిమోనీ ద్వారా పరిచయం చేసుకొని వివాహం చేసుకున్న వైనం.

వివాహ సమయంలో 25 లక్షలు కట్నంగా తీసుకున్న నరేందర్ మరొక 50 లక్షలు డిమాండ్ చేయడంతో ఏలూరులోని మహిళా పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించిన నిర్మల.

దీంతో కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ కాంతిప్రియ దర్యాప్తు చేపట్టడంతో నకిలీ జడ్జి అవతారంలో ఎందర్నో మోసగించినట్లు విషయం వెలుగు చూసిన వైనం.

నిందితుడి పై ఇప్పటికే ఖమ్మం, వరంగల్ జిల్లాలో పలు కేసులు నమోదయి ఉన్నట్లు గుర్తింపు.

ముద్దాయి నరేందర్ గతంలోనే అనేక మోసాలకు పాల్పడి ఎంతమంది యువతీ యువకుల జీవితాలతో ఆటలాడుకున్నట్లు గుర్తించడంతో ఎస్సై కాంతిప్రియ ఆధ్వర్యంలో బుధవారం ఏలూరు రైల్వే స్టేషన్ లో నిందితుడు నరేందర్ ని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసిన వైనం.

ఏలూరులోని డిఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డిఎస్పీ శ్రావణ్ కుమార్.